ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 16.05.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పెంచిన ఇంధన ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

2. హైదరాబాద్‌లోని మలక్‌పేట, ఉప్పుగూడ రైల్వే స్టేషన్లలో జరుగుతున్న ఆధునికీకరణ, అభివృద్ధి పనులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు పరిశీలించారు.

3. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 895 కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులకు సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు.

4. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావును చైర్మన్‌గా నియమించింది.

**పెట్రోల్, డీజిల్ – రేవంత్ రెడ్డి**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖండించారు. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని, రూపాయి విలువ పతనమైందని విమర్శించారు. ఎన్నికల ముందు ధరలు పెంచబోమని

ప్రకటించి, ఫలితాలు వచ్చిన పది రోజుల్లోనే రేట్లు పెంచడం ప్రజలను వంచించడమేనని మండిపడ్డారు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణను సాకుగా చూపి లీటరుకు మూడు రూపాయలకు పైగా పెంచడం సామాన్యులపై పిడుగుపాటు వంటిదన్నారు. ఈ నిర్ణయం వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి పేదలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేస్తూ, పెంచిన ఇంధన ధరలను కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**PTC, HYD**

**శ్రీధర్ బాబు**

పెట్రో ధరల పెంపుతో సామాన్యుడిపై కేంద్రం తీవ్ర భారం మోపుతోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు ఆరోపించారు. సంగారెడ్డి లోని జగ్గారెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం చమురుధారులు పెంచబోమని ప్రకటించిన కేంద్రమంత్రి... ఇటీవల వాణిజ్య సిలిండర్ ధర వెయ్యి రూపాయలు, ఈరోజు పెట్రోల్ ధరలను మీటర్కు మూడు రూపాయలు పెంచడంతో సామాన్యులపై తీవ్ర భారం పడుతుందని శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.

PTC, SANGAREDDY

**రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్‌లో జరిగిన ఒక మీడియా కాన్ క్లేవ్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని, ఆ తర్వాత తర్వాతి తరానికి అవకాశం ఇచ్చి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని 10 శాతం జీడీపీ దేశానికి ఇచ్చేలా తీర్చిదిద్దుతానని, ప్రస్తుత జెన్‌జీ తరం తక్షణ ఫలాలను కోరుకుంటోందని అభిప్రాయపడ్డారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని, రాహుల్‌గాంధీకి ప్రధాని కావాలనే లక్ష్యం లేకపోయినా వికారాబాద్ సభలో తానే ఆయనను ఒప్పించానని వెల్లడించారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి తరఫున ప్రధాని

అభ్యర్థిగా రాహుల్‌గాంధీనే ఉంటారని, ఈ మేరకు కూటమిని ఒప్పిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

డెస్క్

**కిషన్ రెడ్డి**

హైదరాబాద్‌లోని మలక్‌పేట, ఉప్పుగూడ రైల్వే స్టేషన్లలో జరుగుతున్న ఆధునికీకరణ, అభివృద్ధి పనులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్లలో ప్రయాణికులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, పురోగతిలో ఉన్న నిర్మాణ పనుల నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**డెస్క్**

**సమావేశం**

హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జీలు, అబ్జర్వర్ల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పార్లమెంట్ కో-ఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, అభివృద్ధి కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై ఈ సందర్భంగా నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.

డెస్క్

**దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

రాష్ట్రాన్ని గ్లోబల్ ఎక్స్ పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన 48వ ఈఈపీసీ ఇండియా సదరన్ రీజియన్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశ ఇంజనీరింగ్ ఎగుమతుల వృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని, గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర

ఇంజనీరింగ్ ఎగుమతులు 7.5 బిలియన్ డాలర్లకు చేరాయని వెల్లడించారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేసేందుకు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతికతలతో కూడిన ఎకో సిస్టమ్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు.

డెస్క్

**వర్క్ షాప్**

గిరిజన ప్రాంతాల్లో లభించే ఇప్ప పువ్వును వారి ఆర్థికాభివృద్ధికి ప్రధాన వనరుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తోంది. సచివాలయంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో 'మహువా ఫ్లవర్ ప్రాజెక్ట్'పై ప్రత్యేక వర్క్ షాప్ జరిగింది. ఇప్ప పువ్వుతో లడ్డూలు, హెల్త్ ఫుడ్స్, హెర్బల్ టీ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి, మహిళా సంఘాల ద్వారా 'ట్రైబల్ నాచురల్ ఫుడ్ బ్రాండ్స్'గా అంతర్జాతీయ మార్కెట్‌కు అనుసంధానించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 2.5 లక్షల గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ప్రొఫెసర్ వెంకట రామయ్యల ప్రజెంటేషన్ల ద్వారా దీని అమలుపై స్పష్టమైన వ్యూహం రూపొందించామని నాయకులు తెలిపారు.

డెస్క్

**వాకిటి శ్రీహరి**

నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...

బైట్ ... మంత్రి వాకిటి శ్రీహరి

పిటిసి, మహబూబ్ నగర్

**బండి సంజయ్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 895 కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులకు సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈ మేరకు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నిధులతో పట్టణ రవాణా మెరుగుదలకు మోడల్ రోడ్లు, జంక్షన్లు, స్కై వాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం వంటి పనులు చేపడతారని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల పరిశీలన కోసం కేంద్ర అధికారుల బృందం ఇవాళ కరీంనగర్‌లో పర్యటించి స్థానిక అధికారులతో సమావేశం కానుందని పేర్కొన్నారు.

పిటిసి, కరీంనగర్

**మెదక్ ఎంపీ రఘునందస్ రావు**

దేశ హితం కోసం, జనహితం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోది నిరంతరం పని చేస్తున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా లోని సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కృతి వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ...

బైట్: ఎంపీ, రఘునందన్ రావు

పిటిసి, మెదక్

**తెలంగాణ ఉద్యమకారులు - కమిటీ**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ జీఓ జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి సభ్యులుగా, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ కన్వీనర్‌గా ఉంటారు. ఉద్యమకారుల గుర్తింపునకు స్పష్టమైన ప్రమాణాలను రూపొందించి, జాబితాను సిద్ధం చేయడం, వారికి కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రభుత్వానికి సిఫారసు చేయడం

ఈ కమిటీ ప్రధాన బాధ్యత. వీలైనంత త్వరగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వం కమిటీని ఆదేశించింది.

డెస్క్

**సౌండ్ బైట్ ... వనపర్తి**

వనపర్తి జిల్లాను 2026 చివరి నాటికి క్షయ రహిత జిల్లాగా మార్చే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని వైద్య, ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి తెలిపారు.

బైట్ : డాక్టర్ సాయినాథ్ రెడ్డి

పిటిసి, వనపర్తి